క్లుప్తంగా

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్: మండల పరిధిలోని ధర్మోజిగూడెంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ గ్రామ శాఖ సమావేశంలో 56వ బూత్ నూతన కమిటీని పార్టీ జిల్లా నాయకుడు పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. బూత్ కమిటీ అధ్యక్షుడిగా గునగంటి స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పిసాటి దామోదర్‌రెడ్డి, జక్కల శ్రీశైలం, పగిళ్ల లింగారెడ్డి, వట్టి లింగస్వామి, కొంతం వెంకట్‌రెడ్డి, కొంత విక్రంరెడ్డి, కార్యదర్శులుగా పిసాటి నర్సిరెడ్డి, కామెడి మల్లారెడ్డి, దాసర శ్రీకాంత్, ముక్కులో శివచారి, కోశాధికారులుగా ఒకటి సునీల్‌రెడ్డి, కొంత ఉపేందర్‌రెడ్డి, సభ్యులుగా కొంతం లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, సాయిబాబా, మహిపాల్‌రెడ్డి, హరీష్, దిలీప్, మల్లారెడ్డి, మాధవరెడ్డి, హరికృష్ణ, బాలరాజు తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పగిళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, పక్కీరు వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పెద్దులు, లింగారెడ్డి, అచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్ల గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు



కూరెళ్ల విఠలాచార్యతో విద్యార్థులు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలో గల ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ఆదివారం చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలోని శివాని ట్యూషన్ అకాడమీ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య విద్యార్థులకు తెలుగుభాష ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనం విజయ్, శివాని, ఆర్టీబీ రక్షక్ వ్యవస్థాపకుడు ఆవనగంటి సతీష్ పాల్గొన్నారు.

నల్ల పోచమ్మకు బోనాలు

భువనగిరి: పట్టణంలోని బహార్‌పేటలో నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనునాయక్



రాజాపేట: బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రాజాపేట మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా శ్రీనునాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రం అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరిటౌన్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిస్ట్ కమిటీ సభ్యుడు కోటగిరి సత్యేందర్ ఇటీవల మృతిచెందారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఆర్టిస్ట్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కొమ్ము ప్రకాశ్ ఆధ్వర్యంలో సత్యేందర్ కుటుంబ సభ్యులకు రూ.75వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అబ్దుల్ బాసిత్, గాజుల రాము, ఉప్పల్ బాలు, ఉమాపాణి ఉన్నారు.

రూ.18వేలు ఆర్థికసాయం

అడ్డగూడూరు: మండలంలోని ధర్మారం గ్రామానికి కప్పల నర్సమ్మ ఇటీవల మృతిచెందింది. ఆదివారం ధర్మారం గౌడ సంఘం సభ్యులు నర్సమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.18 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ జట్ల ఎంపిక

వలిగొండ: మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలను ఆదివారం ఎంపీపీ నూతి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు మార్చి 2, 3, 4 తేదీల్లో నాగార్జునసాగర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల యుగేందర్‌రెడ్డి, పూల నాగయ్య, ఎలిమినేటి సురేష్, దంతూరి రాములు, బుర్ర మహేందర్, సుంకి వెంకటేశం, సాయిని యాదగిరి, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగస్వామి, మైసోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి రథోత్సవం

భువనగిరి రూరల్: భువనగిరి మండలం రాయగిరిలో వేంకటేశ్వస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారి దివ్య విమాన రథోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. రథ నిర్మాణ దాత కాయితి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు రథోత్సవాన్ని ప్రారంభించగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ పాల్యా హనుమంతునాయక్, మాజీ సర్పంచ్ కల్లెం బాల్‌నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ మేకల బాల్‌నర్సింహయాదవ్, ఆకుల నర్సింహరావు, భువనగిరి భిక్షపతి, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవం ప్రారంభిస్తున్న కాయితి వెంకట్‌రెడ్డి

గ్రామాల్లో కానరాని 'పల్లె వెలుగు'

- ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తున్న గ్రామీణ ప్రాంతవాసులు



ఆటోలో వెళ్తున్న ప్రయాణికులు

రామన్నపేట: గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రవేశపెట్టిన పల్లె వెలుగు బస్సులు గ్రామాలలో కనిపించడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంత వాసులు, విద్యార్థులు ప్రైవేట్ వాహనాలు, ఆటోలపై ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యానికి మహిళలు నోచుకోవడం లేదు. రామన్నపేట మండలంలో 24గ్రామాలు, 14 ఆవాస గ్రామాలు ఉన్నాయి. కరోనా కంటే ముందు నార్కట్‌పల్లి డిపోకు చెందిన బస్సులు లక్ష్మాపురం, కక్కిరేణి, సూరారం రూట్లలో ఉదయం, సాయంత్రం వేళ, అమ్మనబోలు మార్గంలో విరివిగా, చౌటుప్పల్ రూట్‌లో షటిల్ బస్సు నడిచేవి. దాదాపు అన్ని రూట్లలో కళాశాలలు, పాఠశాలల సమయానికి అనుకూలంగా పల్లె వెలుగు బస్సులు రాకపోకలు కొనసాగించేవి. అయితే కరోనా సమయంలో రద్దయిన బస్సులను ఆర్టీసీ అధికారులు తిరిగి పునరుద్ధరించలేదు. అదే సమయంలో నార్కట్‌పల్లి డిపో బస్సులను ఇతర డిపోలకు తరలించడం వల్ల బస్సుల కొరత ఏర్పడింది. రామన్నపేట బస్‌స్టేషన్ యాదగిరిగుట్ట డిపో పరిధిలోకి వెళ్లింది. యాదగిరిగుట్ట డిపో అధికారులు వారికి సంబంధించిన బస్సులను కూడా నడపడం లేదు. దీంతో గ్రామీణ ప్రజలు, విద్యార్థులు ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇంధనం రేట్లు పెరగడంతో సీట్లు నిండే వరకు ఆటోలు కదలడం లేదు. ఆటోస్టాండ్‌ల వద్ద జనం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలు నోచుకోవడం లేదు. ముఖ్యంగా కళాశాలకు వెళ్లే విద్యార్థులు రోజుకు దూరాన్ని బట్టి రూ.40 నుంచి రూ.60 ఖర్చు చేస్తున్నారు. దీంతో కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం తగ్గిపోయింది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసులను పునరుద్ధరించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరతున్నారు.

గ్రామాలకు బస్సులు నడపాలి



మూడు సంవత్సరాలుగా గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు రావడం లేదు. ప్రజలు ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో విద్యార్థులు బస్‌పాస్ తీస్తే కాలేజీకి వెళ్లి వచ్చేవారు. ఇప్పుడు రోజూ డబ్బులు పెట్టి ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. ప్రభుత్వం గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను నడపాలి. – గాదె పారిజాత, ఎంపీటీసీ సభ్యురాలు, మునిపంపుల

ఆటోలు కూడా నడవవు

మా ఊరికి బస్సులు నడుస్తలేవు. ఆటోలు కూడా నడవవు. నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్నారం, అక్కెనపల్లి, మాండ్ర గ్రామాలకు నడిచి వెళ్లి ఆటోలు ఎక్కి పోవాలి. కంకర రోడ్డు ఉన్నప్పుడటు వంటిది రామన్నపేటకు, చిట్యాలకు బస్సు నడిచేది. డాంబర్ రోడ్డు అయినంక బస్సులు నడుస్తలేవు. చాలా ఇబ్బంది అవుతుంది. మా గ్రామానికి పల్లె వెలుగు బస్సులు వేయాలి.

– మాండ్ర మల్లమ్మ కక్కిరేణి

వైభవంగా రంగనాయకస్వామి రథోత్సవం



పెద్దరావులపల్లిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



పోచంపల్లి పట్టణ కేంద్రంలో శతఘటాభిషేకంలో పాల్గొన్న మహిళా భక్తులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో భూనీలాదేవి, రంగనాయకస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రథోత్సవంతో ముగిశాయి. కాగా ఉదయం రథాంగ పూజలు నిర్వహించారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జడల అంజయ్య, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, మాజీ సర్పంచ్ మట్ట బాలమణిసుదర్శన్, ఏనుగు దర్శన్‌రెడ్డి, ధర్మకర్తలు ఏనుగు కొండల్‌రెడ్డి, చేగూరి ప్రభాకర్, మర్రిపాల యాదయ్య, పల్లా విష్ణువర్ధన్‌రెడ్డి, పి. రామకృష్ణ, గుర్రాల శంకరయ్య, నాగభూషణ్, సంగెం గణేశ్, వర్కాల బాలచందర్, మోటె బాలకృష్ణ, పంతంగి భానుప్రకాశ్‌చారి, అర్చకులు రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శతఘటాభిషేకం..

పోచంపల్లి పట్టణ కేంద్రంలోని మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శతఘటాభిషేక కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్థానిక చిన్నేటి నుంచి మహిళా భక్తులు కళశాలలో జలాలను తీసుకొచ్చి శివలింగానికి జలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం రుద్రాభిషేకం, హోమం, అంజనేయ అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చేపూరు రామ్మోహనచారి, నందిగామ కృష్ణమాచారి, రాఘవేంద్రచారి, ఎర్రోజు స్వామి, భిక్షమాచారి, దేవరకొండ ఆనంద్‌చారి, ఎర్రోజు ప్రభాకరచారి, బానాల శ్రీనివాసచారి, గుంటోజు యాదగిరిచారి, బ్రహ్మాచారి, మహేశ్, రవి, దేవాలయ అర్చకులు మహంకాళి శ్రీనివాస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహరాజ్ గొప్ప వ్యక్తి



శివాజీ విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి: ఛత్రపతి శివాజీ మహరాజ్ గొప్ప వ్యక్తి అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. హిందూవాహిని ఆధ్వర్యంలో అదివారం భువనగిరి పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. శివాజీ విగ్రహాన్ని భువనగిరిలో ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. అంతకు ముందు పట్టణంలో హనుమాన్‌వాడ నుంచి నల్లగొండ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శివాజీ వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం గోళి పింగళ్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల రాజు, ప్రాంత కమిటీ సభ్యులు గీస ఆనంద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు బీసుకుంట్ల శివగణేష్, పట్టణ అధ్యక్షుడు ఊదరి రామరాజు, కార్యకర్తలు కదారి శివ, ఉడుతల భరత్, రామగోని భాను, హేమంత్, శ్రీధర్, అనిల్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం



బెల్టులు సాధించిన విద్యార్థులు

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని సాయి చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్ ఆవరణలో స్టాండర్డ్ సిటూరియో కరాటే ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు స్టాండర్డ్ సిటూరియో కరాటే గ్రాండ్ మాస్టర్ పి. బాలరాజు హాజరై విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టులు నిర్వహించి బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బి. రవీందర్‌రెడ్డి, సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, సుల్తాన్, అంజయ్య, సీనియర్ స్టూడెంట్ బుర్ర సంతు, భువనగిరి మాస్టర్ మహేందర్ పాల్గొని బెల్టులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ముగిసిన కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. శ్రీపుష్పగిరి పీఠాధిపతులు మదభినోద్దండ విద్యాశంకర భారతీ ఆధ్వర్యంలో ముగింపు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాతలు ఏనుగు సురేందర్‌రెడ్డి–సునందినీ దంపతులతో పాటు ఎంపీటీసీ యాస కవిత, మాజీ ఎంపీపీ పి. హేమలత, మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచులు జన్నాయికోడె నగేష్, బీసు చందర్‌గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమావేశంలో మోటకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్ 2007-08 బ్యాచ్



సంస్థాన్ నారాయణపురం: జనగాం జెడ్పీహెచ్చెస్ 1992-93 బ్యాచ్

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008–09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానించారు.

జనగాం జెడ్పీహెచ్‌ఎస్..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాల 1992–93 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు అమర్, శాస్త్రి, పురుషోత్తం రాజు, వనమ్మ, సలీమాను సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో కొనరెడ్డి లక్ష్మయ్య, బెలిదె సుధాకర్, బెల్లంకొండ శంకరయ్య, బెలిదె రవి, మంచాల సైదులు, రమేష్, శ్రీను, రాములు, శంకరయ్య,వెంకటరమణ, వెంకటేశం, జంగయ్య, ధనలక్ష్మి తదితరులున్నారు.

మోటకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్..

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007–08వ విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయుడు యాదిరెడ్డి, ఉపాధ్యాయులు జగన్‌మోహనాచార్యులు, బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, వెంకటేశం, దయాకర్‌రెడ్డి, స్టాలిన్‌బాబా, సునీత, చక్రపాణి, స్లీవరాజు, రాజయ్య, నర్సయ్య, పూర్వ విద్యార్థులు మానెగళ్ల విక్రం, భూమండ్ల సతీష్, రామడుగు రోషిణి, హిమబిందు, మౌనిక, శరణ్య, హమీద్, కార్తీక్, శేఖర్‌గౌడ్, నవీన్‌రెడ్డి, కృష్ణ, సాయి, శివ, ఆసిఫ్, నవీన్, శశి, మత్స్యగిరి ఉన్నారు.

బస్వాపురం జెడ్పీహెచ్‌ఎస్..

భువనగిరి: మండలంలోని బస్వాపురం జెడ్పీహెచ్‌ఎస్ 2005–06 పదో తరగతి బ్యాచ్ ఆదివారం భువనగిరి పట్టణ శివారులోని దీప్తి హోటల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మచ్చ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లి జెడ్పీహెచ్‌ఎస్ 2008-09 బ్యాచ్



భువనగిరి: బస్వాపురం జెడ్పీహెచ్‌ఎస్ 2005-06 బ్యాచ్

విగ్రహ దాతలకు సన్మానం



పులిగిళ్లలోని రామలింగేశ్వర ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న దాతలు

వలిగొండ: మండలంలోని పులిగిళ్లలో గల రామలింగేశ్వరస్వామి ఆలయంలో గోలిగూడేనికి చెందిన పనుమటి బుచ్చిరెడ్డి కుమారుడు పనుమటి నర్సిరెడ్డి, వెంకటమ్మ దంపతులు ఆదివారం శివపార్వతుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జక్కా వెంకట్రెడ్డి, వాకిటి శ్రీకాంత్రెడ్డి, వారకాంతం వెంకట్రెడ్డి, పనుమటి రాజశేఖర్రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రంయాదవ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రానికి బీఆర్‌ఎస్ నాయకుడు, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రంయాదవ్ గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, గుండు మధు తదితరులు చంద్రంయాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, నాయకులు తడక వెంకటేశం, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మక్తాల వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లద్దాలు పంపిణీ

రామన్నపేట: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(ఈసీఐఎల్) ఆధ్వర్యంలో జనవరి 26న రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్న 53 మందికి శస్త్రచికిత్సలు చేయించారు. అదేవిధంగా కంటి పరీక్షలు చేయించుకున్న 88 మందికి ఆదివారం గ్రామంలో కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మొలుక రామచంద్రయ్య, కక్కునూరి శ్రీకాంత్, కవిటి రామకృష్ణ, పాదం దామోదర్, స్థానిక నాయకులు కాటెపల్లి యాదయ్య, పెద్దగోని వెంకటేశం, సింగనబోయిన గణేష్, గర్దాసు సురేష్, పబ్బు రమేష్, ఎర్రం దాసు, మండల జానయ్య పాల్గొన్నారు.

వలిగొండలో ఎఫ్‌ఎస్‌సీఏ ఆధ్వర్యంలో..

వలిగొండ: మండల కేంద్రంలో ఇటీవల ఎఫ్‌ఎస్‌సీఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న పలువురికి ఆదివారం అసోసియేషన్ సభ్యుడు డాక్టర్ కుంభం రాంచంద్రారెడ్డి సౌజన్యంతో అసోసియేషన్ సభ్యులు కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలుసం రమేష్, కుంభం వెంకటపాపిరెడ్డి, చండీప్రసాద్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, కూర శ్రీనివాస్, యానాల సత్యనారాయణరెడ్డి, వెంకటరమణ, మురళి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మకు ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు మార్కెట్ ఏరియాలో గల సమ్మక్క, సారలమ్మ గద్దెలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐలయ్య దంపతులకు ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి ఆశీస్సులు అందజేశారు.



పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దంపతులు

ఘనంగా దుర్గమ్మ పండుగ



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

బొమ్మలరామారం: మండలంలోని నాగినేనిపల్లిలో ఆదివారం దుర్గమ్మ పండుగ, పెద్దమ్మ, పోషమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లలకు డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండోజు అంజనేయులు, కాంగ్రెస్ మండల నాయకులు రామిడి జంగారెడ్డి, మాజీ సర్పంచులు బట్కీరు బీరప్ప, బోగ కల్పన వెంకటేష్, మంత్రాల శ్రీహరి, మామిండ్ల కృష్ణ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా కల్యాణోత్సవం

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత ఎగమాటి రాంరెడ్డిఅరుణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, ఎల్. సుజాత, ఆలయ కమిటీ చైర్మన్లు బొనుగ ఉప్పల్‌రెడ్డి, కాసగాని నరసింహ, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు చింతల వరలక్ష్మిభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు చాతరాశి అంజయ్య, చాతరాశి వీరస్వామి పాల్గొన్నారు

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



భువనగిరి: బ్రిలియంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులతో పదో తరగతి విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి: కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులతో పదో తరగతి విద్యార్థులు

భువనగిరి: పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, పాడిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జేవీడీ ప్రసాద్‌రావు, ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు హమీద్, రాణి, రాజు, శ్రీశైలం, మాధవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అనంతరం స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథం, వంగూరి స్వాతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని 01, 09, 16, 19 వార్డుల్లో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆదివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ శ్రీశైలం తదితరులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండీ బాబాషరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బండమీది మల్లేష్, గోపగోని లక్ష్మణ్, కొరగోని లింగస్వామి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్ నారాయణపురం: హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో ఆదివారం సంస్థాన్ నారాయణపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు, యోగాపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యురాలు జయమ్మ, మఠం సేవకులు వేణు, నగేష్, నర్సింగ్, సుభాష్, విఘ్నేష్, శివ, శివస్వామి, అరుణ్, రాజు, మధు తదితరలు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

రాజాపేట: ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆధ్యాత్మిక గురువులు సిద్దిపేట భీమేశ్వర్, మేగా మురళి నాగేశ్వర్‌రావు, సతీష్ అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో గౌటె బాలరాజు ఏర్పాటు చేసిన ఉచిత ఆధ్యాత్మిక పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, భద్రయ్య, నాగరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

భువనగిరిటౌన్: జిల్లా వ్యాప్తంగా షాబాన్ పండుగను ముస్లిం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి ముస్లింలు మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు ఖురాన్, హదీస్ గ్రంథాల ప్రాముఖ్యతను వివరించారు.

బెల్టు షాపులో సోదాలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని సరళమైసమ్మ దేవాలయం వద్ద కిరాణం షాపులో ఎస్ఐ జగన్ ఆదివారం సోదాలు నిర్వహించారు. చిలువేరు చంద్రశేఖర్ వద్ద నిల్వ చేసిన మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. బెల్టు షాపు నిర్వహకుడిపై కేసు నమోదు చేశారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం 8వ వార్డులో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ తెలిపారు. వేసవిలో సరిపడా నీరు సరఫరా చేసేందుకు గాను లక్కారం గ్రామానికి చెందిన గోపనబోయిన అచ్చయ్య ఇంట్లోని బోరును ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాశం శ్రీనివాస్, బద్రి బాలరాజ్, జాజుల గణేష్, పాండు, వెంకటయ్య, నరేష్, ముత్యాలు, పాష తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): దేశ వ్యాప్తంగా రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీ సరిహద్దులో పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన రైతులతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.